క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం



వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ ఫణికుమార్ చిత్రంలో చకిలం అనిల్‌కుమార్

రామగిరి(నల్లగొండ) : చకిలం శ్రీనివాసరావు శతజయంతి సందర్భంగా ఆదివారం పట్టణంలోని ఆయన నివాసంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చకిలం అనిల్‌కుమార్ ప్రారంభించారు. డాక్టర్ సీహెచ్.ఫణికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో సుమారు 500మందికి బీపీ, షుగర్, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించినట్లు అనిల్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో చీరంశెట్టి రమేష్, అక్కినేపల్లి నరసింహారావు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు పల్లె రంజిత్‌కుమార్, కొండల్‌రావు, వట్టికోటి భిక్షం, యాదగిరిరావు, సయ్యద్ ఫిరోజ్, చైతన్యకుమార్, ఎస్‌కె.లతీఫ్, ఇందిర, రవి, చకిలం సునీల్‌కుమార్, యశ్వంత్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు సాయం

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన చింతమళ్ల భాస్కర్ (23) ఇటీవల మృతి చెందాడు. దీంతో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బచ్చుపల్లి గంగాధర్‌రావు బాధితుడి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. అదే విధంగా గ్రామానికి చెందిన మాగి మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనకు రూ.5వేల ఆర్థికసాయం చేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు బెజవాడ లక్ష్మీనారాయణ, కోటగిరి రాధ కృష్ణ, మంగినపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శ్రీశంభులింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

మర్రిగూడ : మండలంలోని మేటిచందాపురం పరిధిలోని ఇందుర్తి గ్రామంలో గల శ్రీశంభులింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కుంభం వెంకట్‌రెడ్డి, ఆలయ సలహాదారుడు చెరుకు లింగంగౌడ్, సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్నరవి, ఎంపీటీసీ ఉరిపక్క సరితనగేష్, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, నాగబండి నర్సింహ, ఏరుకొండ అబ్బయ్య, గంట కృష్ణ, గిరి యాదయ్య, మురళి, లింగస్వామి, యాదయ్య, భిక్షం, రాము, యాదగిరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

22న రథోత్సవం

మర్రిగూడ : మండల కేంద్రంలోని శ్రీభవానీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 22న ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు లోక వెంకటశర్మ, సర్పంచ్ నల్ల యాదయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పేదలకు అండగా ఉంటాం



అన్నదానం చేస్తున్న కోమటిరెడ్డి లక్ష్మి

మునుగోడు : నియోజకవర్గంలోని పేద ప్రజలకు తమ కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి లక్ష్మి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శివరామక్షేత్రాలయంలో ఆమె అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తన భర్తకు, తనకు ఎలాంటి పదవులు లేకపోయినా ఆపదలో ఉన్న పేదలకు తమ వంతు సహాయ సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పురోహితుల, భక్తులు పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్‌పై మూగజీవాలు వెళ్లకుండా చూసుకోవాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

నార్కట్‌పల్లి : రైలు ప్రమాదాలు జరగకుండా మూగజీవాలైన గొర్రెలు, మేకలు, పశువులను రైల్వే ట్రాక్‌పై రాకుండా చూసుకోవాని రైల్వే ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ పీబీ ఇంగిలా, ఎస్ఐ వెంకటయ్య కోరారు. ఆదివారం మండలంలోని గోపాలాయపల్లిలో రైల్వే శాఖ ఆధ్వర్యంలో ప్రజలతో అధికారులు సమావేశం నిర్వహించారు. రైలు పట్టాలపై మూగజీవాలు వెళ్లకుండా చూసే విధంగా అవగాహన కల్పించి వారు మాట్లాడారు. రైలు పట్టాలపై మూగజీవాలను మోత కోసం పంపితే ప్రమాదాలు జరుగుతాయన్నారు. రైలు వెళ్లే సమయంలో గ్రామ సమీపంలో గల కొంత మంది గుర్తుతెలియని వ్యక్తులు రాళ్లు విసరడంతో డ్రైవర్‌కు తగిలి రైలు ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. రాళ్లు రువ్విన వారిని గుర్తించి వారికి కఠిన శిక్ష విధించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సర్పంచ్ గోసుల భద్రాచలం, ఉపసర్పంచ్ యాట సైదులు, పరమేష్, లింగయ్య, రైల్వే కానిస్టేబుల్ బాలునాయక్ తదితరులున్నారు.

నత్తనడకన క్రీడా ప్రాంగణాలు

- మెజారిటీ గ్రామాల్లో అనువైన భూములు కరువు
- స్థల సేకరణపై పట్టించుకోని ఉన్నతాధికారులు



కాసనగోడులో క్రీడా ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు (ఫైల్)



కొర్లపహాడ్‌లో గుర్తించిన స్థలంలో ఉన్న బండరాళ్లు

కేతేపల్లి : గ్రామీణ ప్రాంత యువతీ, యువకుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న క్రీడా ప్రాంగణాల ప్రక్రియ మండలంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. మండలంలోని 16పంచాయతీలు, మారో 6అవాస గ్రామాలు ఉన్నాయి. ప్రతి గ్రామ పంచాయతీతో పాటు, ఆవాస గ్రామాల్లో సైతం క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే మండలంలోని కాసనగోడు, బొప్పారం గ్రామాల్లో పనులు పూర్తి కాగా భీమారం, కొప్పోలు, వడ్డెరగూడెం గ్రామాల్లో అనువైన స్థలాలు గుర్తించినప్పటికీ పనులు మాత్రం ఇంకా ప్రారంభం కాలేదు. గత ఏడాది జూన్‌లోనే పూర్తి చేయాలని జిల్లా అధికారులు ఆదేశించినా క్షేత్రస్థాయిలో ముందుకు సాగడం లేదు.

వేధిస్తున్న స్థల సమస్య..

క్రీడా ప్రాంగాణాల ఏర్పాటుకు మండలంలో ప్రధానంగా స్థల సమస్య ఎదురవుతుంది. మెజార్టీ గ్రామాల్లో స్థలం దొరకడం లేదు. ఒక్కో క్రీడా ప్రాంగణానికి అర ఎకరం నుంచి ఎకరం స్థలం కేటాయించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. మండల రెవెన్యూ అధికారులు గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించి క్రీడా ప్రాంగణం ఏర్పాటుచేయాలని మండల పరిషత్ అధికారులకు అప్పగించాయి. కానీ ఏగ్రామానికి వెళ్లినా ప్రభుత్వ స్థలాలు దొరకడం లేదు. రెవెన్యూ రికార్డుల్లో మాత్రం ప్రభుత్వ స్థలాలు ఉన్నట్టుగా కనిపిస్తున్నాయి. గ్రామాల్లో ప్రభుత్వ భూముల కబ్జా కోరల్లో ఉండటంతో అక్కడా అనువైన స్థలాలు లేవు. చీకటిగూడెంలో అనువైన ప్రభుత్వ స్థలం ఉన్నప్పటికీ గుర్తించటంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక గుడివాడ, కేతేపల్లి, తుంగతుర్తి గ్రామాల్లో రెవెన్యూ అధికారులు గుర్తించిన భూములు చెరువు శిఖంలో ఉన్నాయి. కొర్లపహాడ్, ఇప్పలగూడెం, బండపాలెం గ్రామాల్లో గుర్తించిన భూముల్లో బండరాళ్లు ఉన్నాయి. ఉప్పలపహాడ్ కొండకిందిగూడెం గ్రామాల్లో గుర్తించిన భూముల్లో నివాసగృహాలు, గడ్డివాములు ఉన్నాయి. చెర్కుపల్లి, కొత్తపేట గ్రామాల్లో ముళ్లపొదలతో కూడిన చెట్లు ఉన్నాయి. పాఠశాలల్లో ఏర్పాటు చేస్తే విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడుతుందని పలువురు హెచ్‌ఎంలు వ్యతిరేకిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో క్రీడా ప్రాంగణాల పనులు ప్రారంభం కావడం లేదు. స్థలాల గుర్తింపులో జిల్లాస్థాయి అధికారులు పట్టించుకోకపోవడం, పనుల నిర్వహణపై స్థానిక మండల అధికారులు దృష్టి సారించకపోవడంతో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుపై నీలినీడలు కమ్ముకున్నాయి.

స్థలం ఉన్నా గుర్తించడం లేదు



ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న క్రీడాప్రాంగణం మా గ్రామంలో ఏర్పాటు చేద్దామంటే అధికారులు స్థలం గుర్తించడం లేదు. గ్రామంలో ప్రభుత్వ భూమి ఉందని అనేక సార్లు అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ఎవరూ పట్టించుకోవడం లేదు. స్థలాన్ని గుర్తించి హద్దులు నిర్ణయించి క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలి.

– కోట వెంకటేశ్వరావు, సర్పంచ్, చీకటిగూడెం

అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేస్తాం



పంచాయతీల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో సమస్య ఎదురవుతుంది. స్థలాలు అందుబాటులో ఉన్న గ్రామాల్లో మొదటి విడత కింద పనులు ప్రారంభించాం. అనువైన స్థలాలను గుర్తించి సాధ్యమైనంత త్వరగా ఆటస్థలాలు అభివృద్ధి చేస్తాము. గ్రామీణ యువతకు ఉపయోగంగా తీర్చిదిద్దుతాం.

– రమేష్ దీన్‌దయాల్, ఎంపీడీఓ, కేతేపల్లి

అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న సలీం

నల్లగొండ టౌన్ : అర్హులైన కార్మికులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సుందరయ్యభవన్‌లో తెలంగాణ కమ్మరి, వడ్రంగి, కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ సమావేశం యూనియన్ పట్టణాధ్యక్షుడు సెలవు సైదాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డబుల్ బెడ్‌రూం ఇళ్లకు ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అర్హులైన కమ్మరి, వడ్రంగి కార్మికులకు పంపిణీ చేయాలని, పట్టణంలో వేలాదిమంది పేదలు ఉన్నారని వారికి భూమి కొనుగోలు చేసి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కార్యదర్శి దాసోజు ప్రభచారి, సోమయ్యాచారి, జనార్దన్ చారి, సురేష్, శ్రీనివాస్‌చారి, అంజనేయులు, వెంకన్న, నరసింహచారి, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

చండూరు : మండల కేంద్రంలోని నేతాజీ పాఠశాలలో 1996 – 97సంవత్సరంలో పదోతరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కలుసుకొని పాత జ్ఞాపకాలు గుర్తుకు చేసుకున్నారు. అనంతరం ఆనాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, వెంకట్రావు, రాములు, నర్సింహ, యాదగిరిరెడ్డి, లక్ష్మణ్, యాదయ్య, యాదశ్రీలను సన్మానించి మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డా.ఇడికోజు శ్రీనివాసాచారి, కేసాని శ్రీధర్ రెడ్డి, సంగెపు శ్యామ్, కడారి రమేశ్, నజీర్, రాంబాబు, పాంపాటి శ్రీనివాస్, గట్టు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయం



కట్టంగూర్ : మాట్లాడుతున్న వీరెల్లి చంద్రశేఖర్



నల్లగొండ టూటౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న ప్రదీప్‌కుమార్

కట్టంగూర్ : రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ ప్రభారి వీరెల్లి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం మండలంలోని ఈదులూరులో ప్రజా గోస – బీజేపీ భరోసా కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ 9సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి తాగుబోతు రాష్ట్రంగా మార్చాడన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీకి తగిన మూల్య తప్పదన్నారు. డబుల్‌బెడ్ రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి, కేజీ టూ పీజీ విద్య, యాదవులకు గొర్రెలు, వైద్యం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు శేపూరి రవీందర్, జిల్లా కార్యదర్శి మండల వెంకన్న, మండల అధ్యక్షుడు నూకల సుధాకర్‌రెడ్డి, శక్తికేంద్రం ఇన్‌చార్జ్ గున్నాల నాగరాజు, పొట్టబత్తుల సైదులు, పొన్న రమేష్, వేణుగోపాలచారి, మాస శ్రీను, ముడుసు భిక్షపతి, పసుల సైదులు, బుద్ధుడు, సాయికృష్ణ, వెంకటాద్రి తదితరులు ఉన్నారు.

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని శ్రీనివాసనగర్ కాలనీలో ఆదివారం ప్రజాగోస – బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ ఆర్.ప్రదీప్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, పోరెడ్డి సురేందర్‌రెడ్డి, ధాయం భూపాల్‌రెడ్డి, రామ్‌రెడ్డి, నీరజ, భవాని, రవిగౌడ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో బీఆర్‌ఎస్ విఫలం

రామగిరి(నల్లగొండ) : ప్రజల సమస్యలు పరిష్కరించడంలో బీఆర్‌ఎస్ పార్టీ విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. ఆదివారం తిప్పర్తి మండలం గోదోరిగూడెంలో నిర్వహించిన శక్తి కేంద్ర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ పార్టీ ప్రజల్లో బలంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ సెంటర్లలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అందరికి వైద్యం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ పల్లె ప్రకాష్, వైద్యపు నాగరాజు, గంట శ్రవణ్, దండిగల నాగరాజు, రాములు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను విస్తృత ప్రచారం చేయాలి

చిట్యాల : పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లిలో ఆదివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాగోస-బీజేపీ భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ, మండల అధ్యక్షుడు పోట్లపల్లి నర్సింహ, బూత్ కమిటీ అధ్యక్షుడు నార్సింగ్ వెంకటేశం, రాచకొండ నరేష్, గరిసె లింగస్వామి, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పాపని, వనజ, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.



రామగిరి(నల్లగొండ) : పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న డాక్టర్ వర్షిత్‌రెడ్డి

దళిత బంధు జీఓ వెంటనే విడుదల చేయాలి

నార్కట్‌పల్లి : రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకం అమలుపై స్పష్టమైన జీఓను తక్షణమే విడుదల చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు లొడంగి శ్రవణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పల్లెపహాడ్‌లో ఎస్సీ కమిటీ హాల్‌లో దుబ్బ నర్సింహ అధ్యక్షతన జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దళితులను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకం ప్రవేశపెట్టి మండలానికి ఒక్కరి చొప్పున కూడా లబ్ధిదారులను గుర్తించలేదని, ఇది కేవలం దళితులను మోసం చేసేందుకు మాత్రమేనని ఆరోపించారు. దళిత సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ దళిత బంధు పథకంపై ప్రత్యేక సమావేశాన్ని జరిపి స్పష్టమైన జీఓను తక్షణమే విడుదల చేయాలన్నారు. సమావేశంలో సంఘం నాయకులు వసుకుల శ్రీను, పెండ్యాల కృష్ణయ్య, మోత్కూరు మల్లయ్య, పులసాని అనంతరెడ్డి, కందాల దామోదర్ రెడ్డి, తీగల నర్సింహ, వస్కుల లక్ష్మి, దుబ్బ విమల, పూలమ్మ, బాసాని శంకర్, బోడ మల్లిఖార్జున్, జిల్లా కృష్ణయ్య, ఎస్‌కె.మధు, మంద నరసయ్య, మంద లింగయ్య తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రవణ్‌కుమార్

ఆర్థికసాయం అందజేత

నల్లగొండ రూరల్ : కనగల్ మండలంలోని పగిడిమర్రి గ్రామానికి చెందిన రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబానికి బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఆర్‌కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరా జు యాదవ్ ఆదివారం రూ.10వేల ఆర్థికసాయం, అదేవిధంగా నల్లగొండ మండలంలోని పెద్దసూరారం గ్రామానికి చెందిన పెండం జండు మృతి చెందగా దశదిన కార్యక్రమానికి హాజరై కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.

కనుల పండవగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం



కట్టంగూర్ : కల్యాణంలో పాల్గొన్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నకిరేకల్ : కల్యాణానికి హాజరైన భక్తులు

నకిరేకల్ : పట్టణంలోని శివాలయంలో శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని ఆదివారం తెల్లవారు జామున కనుల పండవగా నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి స్వామి వార్ల ఊరేంగింపు వివిధ కళా ప్రదర్శనల మధ్య సాగింది. ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, ఆలయ చైర్మన్ పుప్పల సంతోష్, వార్డు కౌన్సిలర్లు చెవుగోని రాములమ్మసైదులుగౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కేతేపల్లి : మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం శివపార్వతుల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మండలంలోని ఇనుపాములలో గల పచ్చలపార్వతి సోమేశ్వరస్వామి దేవాలయం, భీమారం, కేతేపల్లిలోని శంభులింగేశ్వరస్వామి దేవాలయం, గుడివాడలోని రాజరాజేశ్వరీ ఆలయంలో కల్యాణాన్ని కనుల పండవగా నిర్వహించారు. ఇనుపాములలో నిర్వహించిన వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంలు వేర్వేరుగా పాల్గొన్నారు. వేడుకల్లో నకిరేకల్ ఏఎంసీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు జాల వెంకట్‌రెడ్డి, గోలి మంజులవేణుమాధవరెడ్డి, బడుగుల శ్రీనివాస్‌యాదవ్, కట్ట శ్రవణ్, ఆలయ కమిటీల చైర్మన్‌లు కానుగు యాదగిరి, కేశవరెడ్డి, జోగిరెడ్డి, గంగయ్య, సైదులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మహా శివరాత్రిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీశివాంజనేయ దేవాలయంలో శనివారం రాత్రి పూజారులు శ్రీరామడుగు శ్రీనివాసశర్మ, పి.శివప్రసాద్‌లు శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. స్వామివారి కల్యాణ వేడుకలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో మంచినీటి సమస్య ఉందని ఆలయ కమిటీ సభ్యులు కోరగా స్పందించిన ఎంపీ తన సొంత నిధుల రూ.80వేలతో బోరు వేయించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దైద రవీందర్, పెద్ది సుక్కయ్య, రెడ్డిపల్లి సాగర్, మాద లింగస్వామి, వల్లపు శ్రీనివాసరెడ్డి, చెరుకు యాదగిరి, రెడ్డిపల్లి వీరస్వామి, భద్రయ్య, గద్దపాటి రాములు, ఏనుగు సైదులు, గోపి, చెరుకు రామన్న, వెంకట్‌నర్సు, నర్సింహ, లక్ష్మీనారాయణ ఉన్నారు.

ఛాయా సోమేశ్వరాలయంలో బాలరాజు పూజలు..

రామగిరి(నల్లగొండ) : పట్టణ పరిధిలోని పానగల్ ఛాయా సోమేశ్వరాలయంలో మహాశివరాత్రి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ ఆదివారం సందర్శించి శివలింగానికి అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, యాదవ సంఘం నాయకులు నకిరబోయిన మల్లేష్‌యాదవ్, బెల్లి అంజనేయులుయాదవ్, తిరుగుడు రవియాదవ్, వంగూరి నారాయణయాదవ్, జానయ్యయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, వెంకన్నయాదవ్, సందీప్‌యాదవ్, ప్రశాంత్‌యాదవ్, వంశీయాదవ్ పాల్గొన్నారు.

శ్రీశంకరా ఆశ్రమంలో రుద్రాభిషేకం

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని హిందూపూర్ శ్రీశంకరా ఆశ్రమంలో మహా శివరాత్రి సందర్భంగా ఆదివారం ఉదయం రుద్రాభిషేకం నిర్వహించారు. సిద్ధ గురువు నాగసాధు శ్రీశ్రీశ్రీ శంకరా నందగిరి మహారాజ్ ఆధ్వర్యంలో రుద్రహోమం చేశారు. కార్యక్రమంలో పెరిక ఉమామహేశ్వర్, పడిదల నవీన్‌కుమార్, రమేష్‌రెడ్డి, నగేష్, జనార్దన్‌రెడ్డి, కిరణ్, సత్తిరెడ్డి, గణేష్, వెంకన్న, భక్తులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలోని శివాలయాలలో పార్వతీపరమేశ్వరుల కల్యాణోత్సవాలు శనివారం అర్ధరాత్రి కనులపండువగా జరిగాయి. మండలంలోని చిత్తలూరులో గల శ్రీశాంభవి శంభులింగేశ్వర దేవాలయం, వల్లాలలోని శ్రీపార్వతీశంభులింగేశ్వర దేవాలయం, భైరవునిబండలోని శ్రీగంగాభవానీ సమేత ఉమామహేశ్వర దేవాలయాల్లో స్వామివార్ల కల్యాణోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ఉత్సవ నిర్వాహకులు, దేవాలయాల అభివృద్ధి కమిటీల ప్రతినిధులు, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

అలరించిన సంగీతవిభావరి..

చిత్తలూరు గ్రామంలో జరిగిన పార్వతిపరమేశ్వరుల కల్యాణోత్సవంలో నకిరేకల్‌కు చెందిన అన్నమయ్య కళాసమితి బృందం నిర్వహించిన సంగీతవిభావరి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

నార్కట్‌పల్లి : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలోని శ్రీ శివపాదం ఆలయంలో శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం శివపార్వతుల కల్యాణం చెర్వుగట్టు దేవాలయ ప్రధాన అర్చకుడు డాక్టర్ పోతులపాటి రామలింగేశ్వరశర్మ, శ్రీకాంత్ శర్మ అర్చక బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, సర్పంచ్ మేడి పుష్పలతశంకర్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కొండూరు శంకర్, ఉపసర్పంచ్ వడ్డే భూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సైదమ్మసైదులు, లింగస్వామి పాల్గొన్నారు. మండలంలోని గోపాలాయపల్లి శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి ఆలయ ఆవరణలో గల శివాలయంలో ఆదివారం కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, ఈట నాగిరెడ్డి పాల్గొన్నారు.



రామగిరి : ఛాయా సోమేశ్వరాలయంలో అభిషేకం చేస్తున్న బాలరాజుయాదవ్



నార్కట్‌పల్లి : ఎల్లారెడ్డిగూడెంలో కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నకిరేకల్ : శివాలయంలో..



శాలిగౌరారం : చిత్తలూరులో తాళిబొట్టును చూపుతున్న వేదపండితుడు

శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలి



నల్లగొండ టౌన్ : శివాజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్



నార్కట్‌పల్లి : ర్యాలీలో పాల్గొన్న జిల్లా గ్రంథాలయ చైర్మన్, ఎంపీపీ



చండూరు : గట్టుప్పలలో..



చిట్యాల : ఆరేగూడెంలో..

నార్కట్‌పల్లి : నేటి యువత శివాజీని ఆదర్శంగా తీసుకొని హిందూ ధర్మ రక్షణ, సంస్కృతి సంప్రదాయలు కాపాడాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లిఖార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్త నర్సింహ, కార్తీక్, వెంకన్న, ప్రవీన్‌కుమార్, అశోక్ ఉన్నారు.

నల్లగొండ టూటౌన్ : పట్టణంలో ఛత్రపతి శివాజీ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీనగర్ సెంటర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బండారు ప్రసాద్, జనగణమన ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కర్నాటి విజయ్‌కుమార్, కమిటీ సభ్యులు పోలె జనార్దన్, దోసపాటి శ్రీనివాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, నాగరాజు, వెంకన్న, గణేష్ పాల్గొన్నారు.

చండూరు(గట్టుప్పల) : గట్టుప్పల మండల కేంద్రంలో ఆర్య, క్షత్రీయ సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సెంటర్‌లో శివాజీ చిత్రపటానికి సర్పంచ్ ఇడెం రోజ, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఇడెం కైలాసం నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, ఆర్య క్షత్రీయ సంఘం నాయకులు యాదయ్య, సత్తయ్య, రాజు ఉన్నారు.

చిట్యాల : మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆరేకుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కుంటాల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మురాల విజయ్‌కుమార్, జిల్లా గౌరవాధ్యక్షుడు భూతాల భిక్షపతి, గ్రామ అధ్యక్షుడు మురాల రామలింగస్వామి, ప్రధాన కార్యదర్శి కిశోర్‌కుమార్, సోమయ్య పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలో గ్రామభారతి ఆధ్వర్యంలో విద్యార్థులు ఛత్రపతి శివాజీ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామభారతి కమిటీ సభ్యులు పాల్వాయి జగత్ రెడ్డి, కోశాధికారి కొడిచెర్ల గిరి, పగడాల నగేష్, పానగంటి రవి, రాజేందర్, కిట్టయ్య పాల్గొన్నారు.